జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 24-12-2025 పేజీలు : 12

మానేరుపై నాణ్యత లేని చెక్ డ్యామ్ కూలడంపై పూర్తిస్థాయిలో


## విజిలెన్స్ విచారణ

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి): మానేరు వాగు పై నాణ్యత లేకుండా నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ కులిపోయిన ఘటనపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ చేపడతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పెద్దపెల్లి జిల్లా మంథని మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల మధ్య మానేరు ..

మిగతా 6లో...





యాసంగికి

# వారబందీ పద్ధతి

కరీంనగర్ డిసెంబరు 23: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి సీజన్‌కు వారబందీ పద్ధతిలో నీటి విడుదల చేపట్టడానికి అధికారులు నిర్ణయించారు. ఈ యేడాది వర్షాకాలం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. దీంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండింది. కాకతీయ కాలువ ద్వారా ఏడు రోజులు జోన్ - 1కు 3,500 క్యూసెక్కులు, ఎనిమిది రోజులు జోన్-2కు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తారు. లక్ష్మీ కాలువ, సరస్వతీ కాలువ, గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాలకు సైతం నీటి కేటాయింపులు జరిపారు. యాసంగిలో సాగుకు నీరు అందించడానికి అధికారులు 57.68 టీఎంసీలను కేటాయించారు. ఈనెల 24వ తేదీ నుంచి ఎస్సారెస్పీ నీటి విడుదలను అధికారులు ప్రారంభించనున్నారు.

మిగతా 2లో...

10




రోడ్డు ప్రమాదాల నివారణకు

## పటిష్ట చర్యలు చేపట్టాలి

- బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు
-జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలిలి
-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



6

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- పారిశుధ్య నిర్వహణ ను అత్యంత ప్రాధాన్యతగా భావించాలి-కళ్యాణ వేదిక నిర్మాణానికి ప్రణాళికలు
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్-మామిడిపల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం
- పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

# అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ మట్టి కుప్పల తొలగింపు

## ఇన్చార్జి కలెక్టర్ స్పందనకు అభివృద్ధి కమిటీ కృతజ్ఞతలు

**ఎన్టిపిసి, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి):** రామగుండం మున్సిపల్ పరిధిలోని 32వ డివిజన్ ఎన్టిపిసి అంబేద్కర్ కాలనీలో సెంట్రల్ డ్రైనేజీ పనులు చేపట్టి ఆరు నెలలు గడిచినా మట్టి కుప్పలు తొలగించకపోవడంతో వాహనదారులు, సైకిల్‌పై వెళ్లే ప్రజలు స్లిప్పై పడిపోతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానికులు తెలిపారు. ఈ సమస్యపై కాలనీ ప్రజలు రామగుండం మున్సిపల్ ఇన్చార్జి కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రం అందజేయగా, ఆమె సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆమె ఆదేశాల మేరకు సోమవారం డ్రైనేజీ పనుల వల్ల ఏర్పడిన మట్టి కుప్పలను పూర్తిగా తొలగించారు. ప్రజలకు ఉపశమనం కలిగించేలా సమస్యను పరిష్కరించినందుకుఇన్చార్జి కలెక్టర్ అరుణశ్రీ,కాంగ్రెస్‌పార్టీపట్టణఅధ్యక్షులుఆసిఫ్ పాషా,రామగుండం మున్సిపల్ ఎన్టిపిసి సూపర్వైజర్ కుమ్మరి సూర్యలకు 32వ డివిజన్ అంబేద్కర్ కాలనీ అభివృద్ధి కమిటీ తరపున కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పగడపల్లి నారాయణ పాల్గొని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు వేగంగా స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# మాఘ మాస జాతర ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,డిసెంబర్,23: ప్రజాజ్యోతిః** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దత్తత దేవాలయం ఐన మామిడిపల్లి శ్రీసీతారామ చంద్ర స్వామి ఆలయంలో నిర్వహించనున్న శ్రీ మాఘ మాస జాతర ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది.శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో శ్రీమతి ఎల్.రమాదేవి స్వామివారి శేష వస్త్రం,ప్రసాదాన్ని అందజేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్ అధికారులను ఆదేశించారు.



# సూరయ్యపల్లె మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో అలరించిన వార్షికోత్సవ వేడుకలు

**మంథని, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** మంథని మండలం సూరయ్యపల్లె గ్రామంలోని మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు అలరించాయి. పాఠశాల 29వ పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయిలా తో పాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నగాచిన్నారులవిన్యాసాలనుఉత్సాహంగా ప్రోత్సహించారు.




# కోరుట్ల తహసీల్దార్ కృష్ణచైతన్యకు అభినందనలు




**కోరుట్ల, డిసెంబర్ 23 ప్రజాజ్యోతిః**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కోరుట్ల తహశీల్దార్ క ృష? చైతన్య ఎన్నిక కావడంపై రెవెన్యూ ఉద్యోగులు, జిపిఓలు హర్షం వ్యక్తం చేశారు. టీఎన్జీవోస్ అసోసియేట్ అధ్యక్షులు మహముద్ ఆధ్వర్యంలో క ృష? చైతన్య ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పదవిలో రెవెన్యూ శాఖ సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ఆయన సమర్థంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయబ్ తహశీల్దార్లు, గిర్దావర్లు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థినిని అభినందించిన సిపి గౌస్ ఆలాం




**రామడుగు,డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):** ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన 69వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ కరాటే విభాగంలో రామడుగు మండలం అక్షర హై స్కూల్ విద్యార్థిని తూడి అక్షర జాతీయ స్థాయిలో ప్రతిభ కనపర్చి తెలంగాణలో మూడవ స్థానం సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్ సిపి గౌస్ ఆలాం అభినందించారు. ఇట్టి క్రీడల్లో రెండవసారి జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని సిపి అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మినుకుల మునిందర్,కరాటే మాస్టర్ రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు భేషరతుగా క్షమాపణ చెప్పాలి

## రజక సంఘం అధ్యక్షులు లక్ష్మణ్

**గోదావరిఖని, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)ః**తమ కులాన్ని కించపరిచేలా




వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్ 24 గంటల్లో భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని రజక సంఘం రామగుండం కార్పోరేషన్ పట్టణ అధ్యక్షులు బండి లక్ష్మణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి దేవయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కూల్చివేతలపై బిఆర్ఎస్ నేత కౌశికహరి వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ నేత మాట్లాడుతూ చాకలి సదువు చదువుకున్నావా అంటూ వ్యాఖ్యానించడంఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. రజకులను సమాజంలో ఇంటి ఆడబిడ్డల్లా గౌరవిస్తారని గుర్తుచేసారు. కాంగ్రెస్ నేతలు ఇలా అవమానించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఇదేనా అని ప్రశ్నించారు. వీర నారి చాకలి ఐలమ్మ స్పూర్తితో తమ జాతిలోనూ ఉన్నతవిద్యనుఅభ్యసించినవారెందరోఉన్నారని గుర్తుచేశారు. ఇప్పటికైనా యుగంధర్ స్పందించి 24గంటల్లో బహిరంగ క్షమాపణచెప్పనిపక్షంలోఆయనఇంటిముందుచాకిరేవుపెడతామనిహెచ్చరించారు. విలేఖరులఈసమావేశంలోనాయకులురాగులరవీందర్,పైడి రాజయ్య,బిజిగిరివెంకటరాజం,మామిడికుమార్,పైడిపల్లిశ్రీనివాస్,మావిండి పోశం,మామిడి మహేందర్,ఎలా బోతారం సదానందం,పొన్నం సారయ్య,నగునూరు రాజేశం,సురేష్ పాల్గొన్నారు.

# యాసంగికి... (మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో యాసంగి సాగుకు నీటికి ఢోకా లేకుండా పోయింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఆశించిన స్థాయిలో నీటి మట్టం ఉండడం అన్నదాతల్లో ఆనందాన్ని నింపుతోంది. వానాకాలంలో పండించిన పంటలు ప్రస్తుతం చేతికి వచ్చినప్పటికీ శ్రీరాంసాగర్ ఇంకా నిండుకుండ మాదిరిగానే ఉంది. దీంతో యాసంగి సీజన్‌కు నీరు సమృద్ధిగా అందనుండడంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. జిల్లాలో వానాకాలంలో సుమారు నాలుగున్నర లక్షల ఎకరాలకు నీరు అందించారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో సైతం మూడున్నర లక్షల ఎకరాలకు పైగా సాగు నీరు అందనుంది. జిల్లాలో యాసంగిలో వివిధ పంటల సాగు అయ్యే అవకాశాలున్నాయి. వారబందీ (ఆన్ అండ్ ఆఫ్) పద్ధతిలో ఎస్సారెస్పీ నీటి విడుదల జరగనుంది. ఎనిమిది రోజుల పాటు ఆన్, 7 రోజుల పాటు ఆఫ్ పద్ధతిలో నీటిని విడుదల చేయడానికి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా ఎనిమిది తడులుగా నీటి విడుదల చేయనున్నారు. కాకతీయ కాలువ ద్వారా డీ-5 నుంచి డీ-53 కాలువకు ఏడు రోజులు, డీ-53 నుంచి డీ 94 వరకు కాలువలకు ఎనిమిది రోజులు 3,500 క్యూసెక్కుల నీటిని వదలనున్నారు.

## 45వ డివిజన్ సమస్యలపై పోరాటానికి యూత్ కాంగ్రెస్ సిద్ధ

**మహమ్మద్ అజీమ్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ**



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 23( ప్రజా జ్యోతి ):** నగరంలోని 45వ డివిజన్ ప్రజా సమస్యల పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ సమిష్టిగా పోరాడుతుందని జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాలిద్ అహ్మద్ స్పష్టం చేశారు. ఈరోజు కరీంనగర్‌కు విచ్చేసిన ఆయన, 45వ డివిజన్‌కు చెందిన కాంటెస్టింగ్ కార్పొరేటర్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ప్రజా కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సయ్యద్ ఖాలిద్ అహ్మద్ మాట్లాడుతూ, డివిజన్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, త్రాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి ప్రతి అంశంపై ప్రజల తరఫున యూత్ కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు యువత శక్తిని సమాజాభివృద్ధికి వినియోగించాలి ప్రజల సమస్యలపై స్పందించే నాయకత్వం అవసరం అజీమ్ లాంటి యువ నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి యూత్ కాంగ్రెస్ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని పేర్కొన్నారు.ప్రతి సమస్యపై అజీమ్ ముందుండాలిపూర్తి మద్దతు ఇస్తాం: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీద్రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీద్ మాట్లాడుతూ, 45వ డివిజన్‌లో ఉన్న ప్రతి సమస్యపై మహమ్మద్ అజీమ్ ముందుండి పోరాడాలని సూచించారు. ప్రజలకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా యూత్ కాంగ్రెస్ అజీమ్‌తో కలిసి ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. యువత శక్తిని సమాజ మార్పుకు వినియోగించాలి ప్రజల సమస్యలే మా అజెండా45వ డివిజన్ అభివృద్ధే లక్ష్యం: మహమ్మద్ అజీమ్మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ, 45వ డివిజన్ ప్రజల సమస్యలే తన ప్రధాన అజెండా అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం పోరాడతానని తెలిపారు. జాతీయ, రాష్ట్ర నాయకుల మద్దతుతో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మొత్తంగా, ఈ సమావేశం 45వ డివిజన్‌లో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి, ప్రజా సమస్యలపై ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన కీలక ఘట్టంగా నిలిచింది. ఈ సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్విష్ టౌన్ ప్రెసిడెంట్ విశాల్ పున్నం మధు అంజన్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చీర్లవంచ సర్పంచ్ ను సన్మానం చేసిన మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు

**వేములవాడ, డిసెంబర్, 23: ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్ మండలం ఆర్అండ్ఆర్ కాలనీ చీర్లవంచ గ్రామం నూతనముగా ఎన్నికైన సర్పంచ్ కొలుగురి. కీరణ్మయిని ఈరోజు మున్నూరుకాపు జిల్లా అధ్యక్షుడు బొప్ప. దేవయ్య సర్పంచ్ ఇంటికి వెళ్లి సన్మానం చేశారు.చీర్లవంచ వార్డ్ మెంబెర్ బొడ్డు. దేవవ్వ అంజయ్యను సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమం లో కొలుగురి. మధు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎర్రం. మల్లయ్య, తోట. శంకర్, పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**-అదనపు కలెక్టర్ డి.వేణు-డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి**

**-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్ -23:** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టల్స్ (ప్రభుత్వ, ప్రైవేట్)లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్



వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ ,ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి

**గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది-మంత్రి శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 23:** గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రజా ప్రతినిధులు బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ కన్నాల ఎలక్షన్ ఇన్చార్జి గుండేటి రాజేష్, కన్నాల గ్రామపంచాయతీ సర్పంచ్ మల్కరామస్వామి తదితరులు మంత్రిని, అలాగే రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తుల సహాయ సహకారాలతో కన్నాల గ్రామపంచాయతీని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు గ్రామాభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, తన సలహాలు, సూచనలు తీసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని



సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు కన్నాల గ్రామ అభివృద్ధికి ఎప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉపసర్పంచ్ చాంద్ పాషా, వార్డు సభ్యులు బుజ్జక్క (రాజేశ్వరి), సాజిద్ పాషా (సజ్జు), క్రాంతి, సరేందర్, కుడికాల సురేష్, సిరిపురం శ్రీధర్, రామచందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం న్యాయవాదిగా రేగుల రాజ్ కుమార్ నియామకం

**వేములవాడ, డిసెంబర్, 23: ప్రజాజ్యోతి.** తెలంగాణ హైకోర్టు భారత కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు వాదించేందుకు వేములవాడ గ్రామానికి చెందిన న్యాయవాది రేగుల రాజ్ కుమార్ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియమించింది ఈ పదవి మూడేళ్లపాటు కొనసాగుతారు.రేగుల రాజ్ కుమార్ హైకోర్టు న్యాయవాదిగా 2016 నుండి కొనసాగుతున్నారు దాంతోపాటు వివిధ బ్యాంకు లీగల్ అడ్వైజర్ గా పనిచేయడం జరిగింది.పలు ఆర్గనైజేషన్లో



కూడా లీగల్ అడ్వకేట్ కొనసాగుతున్నరు ఈ నియామకానికి సహకరించిన కేంద్ర హెూంశాఖ సహాయం మంత్రి బండిసంజయ్ కుమార్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావుబిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా వేములవాడ వాస్తవుడైన రేగుల రాజ్ కుమార్ ను పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అభినందించారు.

## గూడ కమలాకర్ ను సన్మానించిన మాల మహానాడు నాయకులు

**తిమ్మాపూర్ డిసెంబర్ 23( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన గూడ కమలాకర్ ఇటీవల జరిగినటువంటి పంచాయతీ ఎలక్షన్లలో పదవ వార్డు మెంబర్ గా గెలుపొందగా మాల మహానాడు నాయకులు మంగళవారం వార్డు మెంబర్ గూడ



కమలాకర్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, మాల మహానాడు నాయకులు దండి రవీందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణిది ప్రముఖ పాత్ర

**- జీఎంలు నరేంద్ర, కొలిపాక**

**రామగిరి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక-పారిశ్రామిక అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక భూమిక పోషిస్తోందని, ప్రత్యక్షంగా-పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ రాష్ట్ర ప్రగతికి బలమైన ఆధారంగా నిలుస్తోందని రామగుండం-3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల జీఎం లు నరేంద్ర సుధాకర్ రావు, కొలిపాక నాగేశ్వరరావులు స్పష్టం చేశారు. సెంటినారి కాలనీలో నిత్యం కార్యాలయంలో నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆర్.జీ-3, ఏ.పి.ఏ ఏరియాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకలలో భాగంగా రామగుండం-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ ప్రధాన పాత్ర పోషిస్తోందని, బొగ్గు ఉత్పత్తి-సరఫరాతో పాటు థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ సంస్థ ముందంజలో ఉందన్నారు. పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు. నిరుద్యోగ యువతకు వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాపార విస్తరణలోనూ సింగరేణి సంస్థ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతోందని



తెలిపారు. ఈ సందర్భంగా అందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అధికారులు, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు జానపద, సినిమా గీతాలకు నృత్య ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల కోసం నిర్వహించిన ఆటల పోటీలు, వెల్ బేబీ షో పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, ఎస్వోటు జీఎంలు ఎం.రామ్మోహన్, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు ప్రవీణ్ వి.ఫాంటింగ్, జే.రాజశేఖర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, సుదర్శనం, బి.వి.సత్యనారాయణ, మురళీకృష్ణ, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రాజేశ్వరి తదితరులు, వివిధ గనుల-విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సేవా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ రాజకీయాల్లో పవర్ గేమ్‌కు బ్రేక్

**- ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేసిన రేవంత్ సర్కార్**




**రామగిరి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రాజకీయాలు రోజు రోజుకు కొత్త మలుపులు తిరుగుతున్నాయి. సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ పోస్టుకు కూడా ఈసారి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. సర్పంచ్ పదవికి రిజర్వేషన్లు అడ్డుగా మారడంతో పలువురు ఆశావహులు వ్యూహాత్మకంగా వార్డు మెంబర్లుగా పోటీ చేసి గెలిచి ఉప సర్పంచ్ పదవిని దక్కించుకోవాలని ప్రయత్నించారు. ఇందుకు ప్రధాన కారణం గ్రామాభివ ృద్ధి నిధులు, బిల్లుల చెల్లింపుల్లో సర్పంచ్, పంచాయతీ సెక్రటరీతో పాటు ఉప సర్పంచ్‌కు కూడా ఉండే 'జాయింట్ చెక్ పవర్'. ముఖ్యంగా మేజర్ గ్రామపంచాయతీల్లో ఉప సర్పంచ్ పదవిని చేజిక్కించుకునేందుకు వార్డు సభ్యులు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చు చేయడానికీ వెనుకాడలేదు. గతంలో అనేక గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య సమన్వయం లేకపోవడంతో గొడవలు, ఆందోళనలు జరిగాయి. ఉప సర్పంచ్‌లకు ఉన్న చెక్ పవర్‌ను రద్దు చేయాలంటూ సర్పంచ్లు అప్పట్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన సందరాలూ ఉన్నాయి. ఈ అనుభవాల నేపథ్యంలో ఈసారి సర్పంచ్ అభ్యర్థులు ముందుగానే తమ మాట వినేవారినే వార్డు సభ్యులుగా గెలిపించుకునేందుకు ప్యానల్స్ ఏర్పాటు చేసి, వారి ఎన్నికల ఖర్చులను కూడా భరించారు. తమ వర్గానికి చెందినవారే ఉప సర్పంచ్‌గా ఉండేలా వ్యూహాలు రచించారు. అయితే ఎన్నికల్లో గెలిచి గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసిన మరుసటిరోజే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఉప సర్పంచ్‌లకు బిగ్ షాక్ ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం 'జాయింట్ చెక్ పవర్'ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో లక్షలు ఖర్చు పెట్టి ఉప సర్పంచ్ పదవిని దక్కించుకున్నవారికి తీవ్ర నిరాశ ఎదురైంది. 2025 పంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్ పదవికి ఏర్పడిన డిమాండ్‌కు ప్రధాన కారణమైన చెక్ పవర్ రద్దు కావడంతో గ్రామ రాజకీయాల్లో కొత్త సమీకరణలు మొదలయ్యాయి. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఇప్పటివరకు గ్రామాభివ ృద్ధి పనుల నిధుల విడుదల, చెల్లింపుల్లో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్‌కూ సమాన బాధ్యత ఉండేది. అయితే రేవంత్ సర్కార్ తీసుకున్న తాజా నిర?యంతో ఉప సర్పంచ్ పాత్ర నిర్వీర్యమవుతోందన్న విమర్శలు వినిపిస్తుండగా, మరోవైపు గ్రామ పాలనలో స్పష్టత, బాధ్యత పెంచేందుకే ఈ నిరయమన్న ప్రభుత్వ వాదన కూడా ముందుకొస్తోంది.

# శభాష్ అనిపించుకున్న బూరుగుపల్లి సర్పంచ్ మొదటి తీర్మానం



**గంగాధర డిసెంబర్ 23:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ప్రధాన రహదారిలో గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా జరిగింది. అధికారులు సర్పంచ్ గా దూలం కళ్యాణ్ కుమార్ తో మరియు ఉప సర్పంచ్ తో, వార్డు మెంబర్లు తో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గ్రామంలో మరణించిన వారికి ఒక్క రూపాయితో దహణ సంస్కారాలు నిర్వహించడం జరుగుతుందని తీర్మానం చేసి తొలి సంతకం చేసారు. గ్రామంలో ప్రధాన సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం నిర?యం తీసుకున్నారు. తొలి రోజే ఇలాంటి నిర?యం తీసుకొవడం పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విషయం చెవిన పడిన ప్రతి ఒక్కరూ..శభాష్ అని అంటున్నారు.

# కూల్చిన చోటే మల్లేష్ కు భేషరుతుగా షాపు నిర్మించాలి

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**




**గోదావరిఖని , డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** కూల్చిన చోటనే ఆకుల మల్లేష్ కు తిరిగి షాపు నిర్మాణం చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే బిఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు.గోదావరిఖనిలో అక్రమ కూల్చివేతలకు నిరసనగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మంగళవారం బి ఆర్ ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు.కూల్చివేత బాధితులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు.అనంతరం డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూరామగుండంలో దుర్మార్గపు పాలన సాగుతుందని,కమీషన్ల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు సంవత్సరాల కాలంగా అభివ ృద్ధి,సుందరీకరణ సాకుతో రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కుల్చివేతలతో నాశనం చేశారన్నారు.ఆకుల మల్లేష్ లలిత దంపతులకు చెందిన షాపును కాంగ్రెస్ నాయకులు విజయ్ వచ్చి ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని ఆకుల లలితతో మాట్లాడమని చెప్పి అదే రోజు అర్ధరాత్రి మల్లేష్ షాపును కూల్చడం దుర్మార్గపు చర్య అని ఆక్షేపించారు.మల్లేష్ షాప్ కు అనుమతులు ఉన్నప్పటికీ ఎందుకు కూల్చారని ప్రశ్నించారు.సింగరేణి చేపడుతున్న నిర్మాణాల్లో కుల్చివేతకు గురైనా చిరు వ్యాపారులకు ఉచితంగా అందించాలన్నారు.2రోజుల్లో కూల్చిన స్థలంలో తిరిగి నిర్మాణం చేపట్టాలని,లేని పక్షంలో బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని చందర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయారెడ్డి,కల్వచర్ల క ృష? వేణీ,కుమ్మరి శ్రీనివాస్,గాధం విజయ,కవిత సరోజిని,బాదె అంజలి,ఎన్.మారుతి,బోడ్డుపల్లి శ్రీనివాస్,బుర్రి వెంకటేష్,అచ్చే వేణు,పిల్లి రమేష్,దొమ్మేటి వాసు,మెతుకు దేవరాజ్,నూతి తిరుపతి,ఇరుగురాళ్ల శ్రావన్,నీరటి శ్రీనివాస్,జక్కుల తిరుపతి,జిట్టవేన ప్రశాంత్,సుజాత పాల్గొన్నారు.

# సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

**వేములవాడ, డిసెంబర్, 23:ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్ మండలం అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కు, విద్యార్థులకు, సీ పీ ఆర్ పైన అవగహన కల్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సిరిసిల్ల ప్రభుత్వఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ సీ పీ ఆర్ చేసే విధానన్ని చేసి చూపించారు అత్యవసర సమయంలో నిమిషం లోపు సీ పీ ఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు. ప్రజలుకుడా సీపీఆర్ పై అవగాహనాకలిగి ఉండటం, నేర్చుకోవడం అనేది ఈరోజులలో ముఖ్యం అని ఈ సందర్భంగా చెప్పారు.



## పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్రణ

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-డ్రగ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలతోపాటు విస్తృత తనిఖీలు నిర్వహించాలి**

**-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన ఇంచార్జి కలెక్టర్, హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ -23: (ప్రజాజ్యోతి): జిల్లాలో



మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూలి గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. డ్రంక్ %డ% డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని పేర్కొన్నారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, అటవీ శాఖ అధికారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుని గా పర్శ ఒదెలు నియామకం

ముత్తారం డిసెంబర్,23 (ప్రజా జ్యోతి):ఐటి, ఇండ్రస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల



శ్రీధర్ బాబు మరియు యువజన నాయకులు రాష్ట్ర టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మంగళవారం రోజు మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పర్శ ఒదెలు ని గ్రామ శాఖ అధ్యక్షులుగా, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎక్స్ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఖమ్మంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామీ, కమాన్పూర్ ఏ ఎం సి మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కమాన్పూర్ డైరెక్టర్ జాగరి సమ్మయ్య ,గ్రామశాఖ ఉపాధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**-పేదల నడ్డి విరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర**

**- గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు మార్చడం సిగ్గుచేటు**

**- వామపక్ష పార్టీ ల డిమాండ్**

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 23( ప్రజా జ్యోతి ): వామపక్ష పార్టీలఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దుచేసి పేదల పొట్ట గొట్టే చట్టాన్ని నిరసిస్తూ మంగళవారం గాంధీ రోడ్డు లోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద తట్టలు,పారలతో నిరసన ధర్నా చేపట్టారు.కార్యక్రమాన్ని ఉద్దేశించిఎ ఐ ఎఫ్ బి రాష్ట్ర కన్వీనర్ అంబటిజోగిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,ఎంసిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లానాయకులు జిందం ప్రసాద్‌లు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు ఉప్పు సత్యాగ్రహ నేత, కుల మతాలకతీతంగా తన ఊపిరిపోయంత వరకు ప్రజల కోసమే పనిచేసిన మహానుభావుడు అడుగుజాడల్లో నడవవలసిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆయన ఆనవాళ్లు లేకుండా చేస్తున్నాయనివారు ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి, నిధులు ఎగ్గొడ్డానికే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నింది. అందులో భాగంగానే ఆ మహాత్ముని పేరు తొలగించి వికజిత్ భారత్ జి రామ్ జి కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందని, ఆ మహాత్మా గాంధీ ఏం తప్పు చేశాడని పేరు మారుస్తున్నారనివారు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలంతా చేయడానికి పని లేక, తినడానికి తిండి లేక సొంత ఊర్లు ఖాళీ చేసి వలసలు వెళ్లే పరిస్థితి నెలకొందని , అటువంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి దొరుకుతుంది అని సంత ృప్తిపడేలోపే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే కూలీలకు పనులు లేకుండా పస్తులు ఉండే పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుందని, ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలకు పనిముట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కొత్త చట్టంలో పేర్కొనడం సిగ్గుచేటు అన్నారు.పాత చట్టంలో పనులు నిరయించే అధికారం గ్రామ సభలకు ఉండేదని కొత్త చట్టంలో నేషనల్ రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ స్టాక్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిర?యిస్తుందని తద్వారా గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులు కాకుండా కేంద్రం ఇష్టానుసారం పనులు కేటాయించే అవకాశం ఉందన్నారు. గత చట్టంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే కొత్త చట్టంలో కేవలం 60 శాతం మాత్రమే నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా 30% నిధుల




భారం కానుంది అన్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిస్తుందన్నారు. కొత్త ఉపాధి పరిస్థితి దేవుడేరుగని, కూలీలు ఉపాధి ఎగ్గొట్టేందుకే పేరు మార్పు అని, నిధులు నిలుపుదల చేయుటకు ఈ కుట్ర అని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలను బతకనివ్వండి అని, అర్ధాకలి కి గురి చేయొద్దని వారు పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం తేవడం కోసం 2004 సంవత్సరంలో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై వామపక్ష పార్టీల ఎంపీలు ఒత్తిడి తీసుకువచ్చి మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకురావడం జరిగిందని బిజెపి ప్రభుత్వం పేరు మార్చిన జిరాంజీ ఆనాడు పార్లమెంటులో ఈ చట్టాన్ని వ్యతిరేకించాడని వారు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ తక్షణమే స్పందించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు గుడి కందుల సత్యం,గిట్ల ముకుంద రెడ్డి, పిట్టల సమ్మయ్య, పైడిపల్లి రాజు,కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, సత్యరావు, రాజశేఖర్,మల్లేశం రాజేశం,అజయ్ గజ్జల శ్రీకాంత్, జి తిరుపతి నాయక్, గామినేని సత్యం,బాకం అంజయ్య, చెంచల మురళి, పుల్లెల మల్లయ్య రాయి కంటి శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వినయ్, శ్రీనివాస్,రాకేష్, సాయికుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్

ముస్తాబాద్, డిసెంబర్ 23( ప్రజా జ్యోతి ): పోతుగల్ గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పెద్దియాదమ్మ శ్రీనివాస్ ని స్థానిక నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోతుగల్ సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు, తన్నీరు శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోపాల వెంకటేశ్వర్ రావు, తన్నీరు నర్సింగ్ రావు, మాజీ ఎంపీటీసీ కొండని బాలకిషన్ పాల్గొని తమ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సన్మానం గ్రామ సేవలో శ్రీనివాస్ అంకితభావానికి, నాయకత్వ లక్షణాలకు గుర్తింపుగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఐక్యతతో కలిసి



పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ఐక్యత గ్రామ ప్రజలకు మరింత శక్తిని, ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ,సన్మానం నా బాధ్యతలను మరింత పెంచింది. పోతుగల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారంతో అంకితభావంతో పనిచేస్తాను" అని అన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

కొనరావుపేట: డిసెంబర్.23(ప్రజా జ్యోతి): కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఈరోజు సర్పంచ్ అప్పల నాగభూషణం మరియు పశు వైద్య అధికారి ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గొర్రెల



పెంపకం దారుల సకాలంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసి గొర్రెలను అనారోగ్యం బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు..

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**-పారిశుధ్య నిర్వహణ ను అత్యంత ప్రాధాన్యతగా భావించాలి-కళ్యాణ వేదిక నిర్మాణానికి ప్రణాళికలు**

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్-మామిడిపల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం**

**-పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**కొనరావుపేట: డిసెంబర్.23(ప్రజా జ్యోతి):** భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయం శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నందు మాఘ అమావాస్య జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ జనవరి 18 న మాఘ అమావాస్య జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. ఈ సందరరేగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే మాఘ అమావాస్య జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ప్రభుత్వ విప్ సూచించారు. జాతర ను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.జాతర ఉత్సవాలకు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు నీడ, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.జాతర సందరరేగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చల్లి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందరరేగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించేలా చలువ పందిళ్ళు వేయాలని తెలిపారు.ఆలయ ప్రాంగణంలో నూతనంగా కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధాంతం చేయాలని వంట శాలను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.. అలాగె 10 వేల లీటర్ల ట్యాంక్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.

# పివి సేవలు అనుసరణీయం

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**




**గోదావరిఖని , డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాని దివంగత పివి నరసింహారావు సేవలు అనుసరణీయమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.మంగళవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్ఎస్.యు.ఐ అధ్యక్షులు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నరసింహారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివ ృద్ధికి పీ.వీ. నరసింహారావుచేసినవిశిష్ట సేవలు చిరస్మరణీయమన్నారు.తెలంగాణలో జన్మించిన మహానేత దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించడం గర్వకారణమని పేర్కొన్నారు.పి వి ఆశయాలు,సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో కొనసాగించాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు బొంతల రాజేష్,కాల్వ లింగస్వామి,మహంకాళి స్వామి,దీటి బాల రాజు,తిప్పారపు శ్రీనివాస్,మారెల్లి రాజిరెడ్డి,కొప్పుల శంకర్,జాలి రాజమణి,దాసరి ఉమా సాంబమూర్తి,రేణికుంట్ల అరవింద్,స్వప్న పాల్గొన్నారు.

# మానేరు పై నాణ్యత లేని చెక్ డ్యామ్ కూలడంపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**






**మంథని, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** మానేరు వాగు పై నాణ్యత లేకుండా నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ కులిపోయిన ఘటనపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ చేపడతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పెద్దపెల్లి జిల్లా మంథని మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల మధ్య మానేరు వాగు పై గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ వారం రోజుల క్రితం కూలిపోయింది. దీంతో మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామ శివారులో చెక్ డ్యామ్ ను కూలిన ప్రాంతాన్ని మంత్రి శ్రీధర్ బాబు అధికారులు, గ్రామస్తులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాణ్యత లోపంతో చెక్ డ్యామ్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి ప్రయోజనాలు లేకపోయినా కమిషన్ల కోసం ఆశాస్త్రీయంగా నిర్మాణం చేపట్టారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన అన్ని చెక్ డ్యామ్ లు అసలు ఎవరి కోసం నిర్మాణాలు చేపట్టారని, దీనివల్ల ఎవరికి మేలు జరిగిందని, చెక్ డ్యామ్ నిర్మాణం ప్రారంభం నుండి కూలిపోవడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదల వెంకన్న, అడవిసోమన్ పల్లి సర్పంచ్ గట్టు దామోదర్ గౌడ్, విద్యుత్ సలహా మండలి సభ్యుడు కాచే శశిభూషణ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, అడవి సోమనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.


# ఖనిలో స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎం హెచ్ ఎన్



**గోదావరిఖని,డిసెంబర్23(ప్రజాజ్యోతి):** పెద్దపల్లిజిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా.కె.ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు గోదావరిఖనిలోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ లను జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఎం.హెచ్.ఎన్.డా.వి.వాణిశ్రీ తనిఖీ చేశారు.మంగళవారం ఈ ప్రాంతంలోని శ్రీ సాయి చిల్డ్రన్ హాస్పిటల్ అండ్ స్కానింగ్ సెంటర్,లోటస్ స్కానింగ్ సెంటర్,అనిల్ డయాగ్నోస్టిక్ సెంటర్,శ్రీ అదితి మెటర్నిటీ అండ్ జనరల్ నర్సింగ్ హోమ్,శ్రీ ఆదిత్య సి.టి స్కాన్ సెంటర్,లక్ష్మి వేణి హాస్పిటల్ను తనిఖీ చేశారు.స్కానింగ్ డేటా ఫాం,ఎఫ్తో పాటు ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించారు.పుట్టబోయే పిల్లలు ఆడైనా,మగైనా సమానమే అన్న భావన సమాజంలో పెంపొందాల్సిన అవసరం ఉందన్నారు.లింగ నిర్ధారణ చేయడం చట్టవిరుద్ధమని,చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొలనూరు మాజీ ఎంపీటీసీ

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**కోనరావుపేట: డిసెంబర్.23(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఇస్తారి ప్రవీణ్,బిఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు వెంకటేశం,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెరుగు దేవయ్య,ప్రశాంత్ వార్డు సభ్యులు పల్లె పరమేశ్వర్,రామన్న పేట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు ఎర్ర కావ్యలు సుమారు 100 మంది రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.. ఈ సందరరేగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కండువాకప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.నూతన వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశీ వారిని ఘనంగా సత్కరించారు..గ్రామాలతోనే రాష్ట్రం అభివ ృద్ధి చెందుతోందని తెలిపారు..నూతన పాలకవర్గానికి తన వంతు సహాయ సహకారలు అందిస్తామని తెలిపారు.. ఇందులో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కే జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా మాజీ జెడ్పిటిసి బండ నరసయ్య యాదవ్ సీనియర్ నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్ గణేష్ తదితరులు ఉన్నారు.

# ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**గంగాధర డిసెంబర్ 23:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం మధుర నగర్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. నియోజకవర్గంలోని 6 మండలాలకు సంబంధించిన మండల అధికారులు, ప్రముఖులు, క్రిస్టియన్ సోదరులు ఈ వేడుకకు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి, విందు నిర్వహించారు.

# హంసిణి,ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్‌లో మూవీ షో



**వేములవాడ, డిసెంబర్, 23: ప్రజాజ్యోతి.** హంసిణి మరియు ధార్మికలిటిల్ జీనియస్ స్కూల్‌లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మూవీషోను ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమన్ని రెండు రోజుల పాటు, సోమవారం మరియు మంగళవారం స్కూల్ క్యాంపస్‌లోని సెమినార్ హాల్‌లో అన్ని సౌకర్యాలతో పిల్లలందరికీ మహావతార్ నరసింహ,సినిమా ప్రదర్శించారు.ఈ మూవీ షోను విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా తిలకించారు. సినిమా వీక్షణతో పిల్లలు మానసికంగా రిలాక్స్ అయ్యారని స్కూల్ కరెస్పాండెంట్ నరాల సంతోష్ తెలిపారు. పిల్లల కోసం ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా వారి మీద ఉన్న ఒత్తిడి తగ్గి, ప్రశాంతంగా చదువుపై మరింత శ్రద్ధ పెడతారని ఆయన అన్నారు.ప్రతిరోజూ పిల్లలకు అన్ని విషయాల్లో ఉత్తమమైనవి అందించాలనే తపనతో స్కూల్ యాజమాన్యం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునికి ఘన సన్మానం

**చొప్పదండి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్నకొండ గ్రామ ఉప సర్పంచ్ జక్కుల అనిల్ కుమార్ ను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, సహచర ఉప సర్పంచులు ఘనంగా సన్మానించారు. అనంతరం జక్కుల అనిల్ మాట్లాడుతూ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండలంలోని ఉప సర్పంచ్ ల అన్ని సమస్యలను పరిష్కరిస్తూ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం సూచనలతో గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉప సర్పంచ్ ల సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సాంబయ్యపల్లె ఉప సర్పంచ్ కొత్తపల్లి నవీన్ కుమార్, వెదురుగట్ట ఉప సర్పంచ్ మారం సమత శ్రీనివాస్, మంగళపల్లి ఉప సర్పంచ్ ఎవన్ రెడ్డి, చిట్యాలపల్లి ఉప సర్పంచ్ సాయికిరణ్, గుమ్లాపూర్ ఉప సర్పంచ్ రమణారెడ్డి, చాకుంట ఉప సర్పంచ్ ఎముండ్ల చంద్ర శేఖర్, కొలిమికుంట ఉప సర్పంచ్ పంజాల లక్ష్మణ్, రాగంపేట ఉప సర్పంచ్ కళ్లెం రవీందర్ రెడ్డి, భూపాలపట్నం ఉప సర్పంచ్ మునిగాల నరేష్, పెద్ద కుర్మపల్లె ఉప సర్పంచ్ కుకట్ల జలజ రాజేశం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెగడపల్లి ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డిని .సన్మానించిన డాక్టర్లు

**కార్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** కార్వ శ్రీరాంపూర్ మండలంలోని. పెగడపల్లి గ్రామ ఉపసర్పంచిగా నూతనంగా ఎంపికైన పత్తి శ్రీనివాసరెడ్డిని మండల కేంద్రానికి చెందినడాక్టర్లు జనగామ మల్లేష్. సార్ల శ్రీనివాస్. బత్తుల రాజు. వద్నాల అజయ్ లు. మంగళవారం రోజున శాలువాలతో .ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 23 :** గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ తొలి మెగా కన్వెన్షన్ పోస్టర్‌ను శనివారం పెద్దపల్లి పట్టణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి చాప్టర్ అధ్యక్షుడు వేల్పురి సంపత్ రావు, సెక్రటరీ డాక్టర్ వి. అశోక్ కుమార్ మాట్లాడారు.డిసెంబర్ 27, 28 తేదీలలో హైదరాబాద్ గండిపేటలోని అక్షయ కన్వెన్షన్‌లో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ తొలి మెగా కన్వెన్షన్‌ను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కన్వెన్షన్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల చాప్టర్లను అధికారికంగా ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే వివిధ దేశాల నుంచి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తెలంగాణ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్‌కు సహకారం అందించనున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి చాప్టర్ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి చాప్టర్ అధ్యక్షుడు వేల్పురి సంపత్ రావు, సెక్రటరీ డాక్టర్ వి. అశోక్ కుమార్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ కంకటి శ్రీనివాస్ అతిథ్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# విక్టరీ షోటోకన్ కరాటే విద్యార్థుల ఘన విజయం

**జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో రెండు గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌లు**

**క్రమశిక్షణతోనే విజయాలు సాధ్యం - రామగుండం సీపీ ప్రవీణ్**



**రామగుండం ,(ప్రజా జ్యోతి) డిసెంబర్ 23 :** రామగుండం విక్టరీ షోటోకన్ కరాటే అసోసియేషన్ దు ఇండియా విద్యార్థులు మరోసారి తమ ప్రతిభతో జాతీయ స్థాయిలో రామగుండం పేరు మిన్నంటించారు. ఆదివారం కాకినాడలో జరిగిన జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్‌తో పాటు బెల్లంపల్లిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు పలు పతకాలతో పాటు రెండు గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌లు సాధించి ఘన విజయాన్ని నమోదు చేశారు.మాస్టర్ బోయపోతు రాము, ఒడ్డేపల్లి నవీన్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులు కటాస్, స్పారింగ్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి ప్రత్యర్థులను మట్టికరిపించారు. ముఖ్యంగా ప్రతిష్ఠాత్మకమైన స్పారింగ్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌ను సుద్దమల్ల హర్షవర్ధన్ కైవసం చేసుకోవడం విశేషంగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో తమిళనాడు, పాండిచేరి, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 1500 మంది కరాటే క్రీడాకారులు పాల్గొనగా, విక్టరీ షోటోకన్ విద్యార్థులు తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు.విజేత విద్యార్థులను అభినందించేందుకు స్వయంగా కార్యక్రమానికి హాజరైన రామగుండం సీపీ ప్రవీణ్ మాట్లాడుతూ, కరాటే కేవలం క్రీడ మాత్రమే కాకుండా జీవన క్రమశిక్షణకు మార్గదర్శకమని అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో క్రీడల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కష్టపడి సాధన చేస్తే చిన్న పట్టణాల నుంచే జాతీయ స్థాయి విజయాలు సాధించవచ్చని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.ఈ అభినందన కార్యక్రమంలో అంతర్గాం ఎస్సై వెంకట్, మాజీ కౌన్సిలర్ ఇస్సంపల్లి అంజలు, సుబోధ్ స్మార్ట్ కిడ్ కరస్పాండెంట్ ఠాకూర్ బల్వన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదగోని సతీష్, మాస్టర్ ఒడ్డేపల్లి సురేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ప్రధాని గా దేశాన్ని స్థిరత్వం వైపు తీసుకువెళ్లిన నేత

**పీవీ నరసింహారావు - పీవీ దూరదృష్టి సేవాభావం తరతరాలకు ప్రేరణగా నిలుస్తుంది**

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**మంథని, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** దేశంక్లిష్ట ఉన్న పరిస్థితుల్లో స్థిరత్వం వైపు తీసుకువెళ్లి, స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాలకు బలమైన పునాది వేసిన గొప్ప నేత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కొనియాడారు. మంథని లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ పీవీ నరసింహా రావు వర్ధంతి కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల దిశగా దేశాన్ని నడిపించిన దూరద ృష్టి కలిగిన నేత పీవీ అని, బహుభాషా వేత్తగా, పండితుడిగా, రచయితగా పీవీ అనేక రంగాల్లో భారత మేధస్సుకు ప్రతీకగా నిలిచారన్నారు. పీవీ దూరద ృష్టి సేవాభావం తరతరాలకు ప్రేరణగా నిలుస్తుందని, వారి ఆలోచనలు, ఆదర్శాలు మనందరికీ మార్గదర్శకంగా నిలవాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ కుదుదల వెంకన్న, విద్యుత్ సలహా మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# శ్రామికుల స్థితిగతులపై విద్యార్థుల అధ్యయనం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగ విద్యార్థులు

**జమ్మికుంట, డిసెంబరు23( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట పట్టణంలోని పత్తి పరిశ్రమలలో పనిచేస్తున్న శ్రామికుల సాంఘిక ఆర్థిక స్థితిగతులపై విద్యార్థులు పనిచేసే ప్రదేశాలకు వెళ్లి అధ్యయనం చేశారు.. విద్యార్థులు శ్రామికుల.. విద్యస్థాయి, నివాస వసతి, ఆరోగ్య స్థితిగతులు, వృత్తిపరమైన అనారోగ్య సమస్య లు, ఆరోగ్య బీమా, నెలవారి ఆదాయం, వినియోగ వ్యయం, పొదుపు, కాటన్ పరిశ్రమలలో కల్పిస్తున్న వసతుల గురించి ఈ ప్రాజెక్టులో అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ రాజేంద్ర, విద్యార్థులు కావేరి, రాహుల్, శశాంక్, సూర్శ్రీ, వైష్ణవి, ఆఫ్రిద్ పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

## విశ్వహిందూ పరిషత్-బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆందోళన

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 23 :** విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ దేశవ్యాప్త నిరసనల పిలుపు మేరకు బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యలను ఖండిస్తూ మంగళవారం పెద్దపల్లి పట్టణంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహాదీ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ బూతగడ్డ రాజ్ కుమార్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసాత్మక ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హిందువులపై దాడులను సహించబోమని, మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని అన్నారు. బజరంగ్ దళ్ నగర సంయోజక్ బోలవేన మణిదీప్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన దీపు చంద్ర హత్యను మతోన్మాద చర్యగా విశ్వహిందూ పరిషత్%--%బజరంగ్ దళ్ భావిస్తోందని చెప్పారు. హిందువులపై జరుగుతున్న హత్యలు, దాడులపై అంతర్జాతీయంగా స్పందన రావాలని కోరారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసాకాండను ప్రపంచ దేశాలు గమనించాలని, మతోన్మాద గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ అంశంపై రాజకీయ నాయకులు, మానవ హక్కుల సంస్థలు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం, సహ కార్యదర్శి మురళీ మోహన్, బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ బూతగడ్డ రాజ్ కుమార్, నగర సంయోజక్ మణిదీప్, అంజన్న, సతీష్ రాజు, తారబాయి, కవిత, వేదశ్రీ, వాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ తరగతులు



**జమ్మికుంట, డిసెంబరు23 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం లో సేంద్రియ, సహజ వ్యవసాయ ప్రాంతీయ కేంద్రం( ఆర్ సి ఎన్ ఓ ఎఫ్) నాగపూర్ వారి ఆర్థిక సహకారం తో డాక్టర్ ఎన్ ప్రవీణ్ కుమార్ జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు సిబ్బంది కి, రైతులకు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. దీనిలో భాగం గా మొదటి రోజు ముఖ్య అతిథి డాక్టర్ ఎన్ ప్రవీణ్ కుమారు జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ఆర్ సి ఓ ఎన్ ఎఫ్ మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, జాతీయ స్థాయిలో ఈ సంస్థ కి సంబందించి ఐదు శాఖలు ఉన్నట్లు ఇవి జీవన, సేంద్రియ ఎరువుల యొక్క నాణ్యత ను పరీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం నీ ప్రోత్సాహించడానికి ఉపయోగపడే పథకాల ను కూడా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... రైతులకు ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన రావడం కోసం దేశ వ్యాప్తంగా 731 కృషి విజ్ఞాన కేంద్రాలు మరియు 30000 కృషి సఖీలు ( మహిళలు) ద్వారా శిక్షణ ఇచ్చే విధంగా 10,000 జీవ వనరుల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పంట దిగుబడికి అతి ముఖ్యమైన సేంద్రియ కర్బన శాతం ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరుగుతుందని తెలిపారు.. కేవికే ప్రధాన కార్యదర్శి విజయ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయం లో కలుపు నివారణ సమస్య అధికం గా ఉందని దాని పైన రైతులకు ఎక్కువ మొత్తం లో అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇవ్వాలని ఆర్ సి ఓ ఎన్ ఎఫ్ వారిని కోరారు.. కేవీకే సీనియర్ సైంటిస్టు హెడ్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు ప్రకృతి వ్యవసాయం లో ఎక్కువ పెట్టుబడి లేకుండా ఆవు మూత్రం, ఆవు పేడ, పచ్చి రొట్టె ఎరువులతో నేల సారాన్ని పెంచడం %d% ప్రకృతి సిద్ధమైన కషాయాలు వంటివి ఉపయోగించడం వల్ల తెగుళ్ళు%d% పురుగుల నియంత్రణ తో పాటు రసాయన ఎరువులు, పురుగు మందులు లేకపోవడం వల్ల నాణ్యమైన పంటను పండించడం వల్ల ఆరోగ్యం ను మెరుగుపరుచుకోవచ్చు అని వివరించారు. కేవీకే సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత ను వివరిస్తూ రైతులు అందరూ ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను తప్పకుండా ఉపయోగించుకోవాలని రైతులను కోరారు.. ఈ కార్యక్రమం లో కేవికే శాస్త్రవేత్తలు సిబ్బంది, జిల్లా వ్యవసాయ అధికారి, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# శాతవాహన రిజిస్ట్రార్ ని సత్కరించిన అధ్యాపకులు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ ని కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరూ ఘనంగా సత్కరించారు. గత వారం బెంగళూరులోని గార్డెన్ సిటీ యూనివర్సిటీ లో జరిగిన ఆలిండియా కామర్స్ అసోసియేషన్ సదస్సు లో జాయింట్ సెక్రటరీగా ఎన్నికోబడినందుకు ఆచార్య జాస్తి రవికుమార్ ని శాలువాతో సత్కరించి హర్షం వ్యక్తం చేస్తూ ఆల్ ఇండియా సెక్రటరీగా మన తెలుగు వాళ్ళు ఎన్నికవటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సైన్స్ విభాగధిపతి డాక్టర్ జోసెఫ్ రాజు, గణిత శాస్త్ర విభాగధిపతి డా. ప్రసాద్, ఆంగ్ల విభాగధిపతి డా.విజయ ప్రకాష్, కెమిస్ట్రీ అధ్యాపకులు డా. కె. రాజు,డా. విజయకుమార్,డా.రవికుమార్, వృక్ష శాస్త్రవిభాగాధిపతి డా. ఎస్. కిరణ్, మేనేజ్మెంట్ అధ్యాపకులు డా. మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# చొప్పదండి జెడ్పిహెచ్ఎస్ (బాలురు)లో స్పోర్ట్స్ డ్రెస్ ల పంపిణీ



**చొప్పదండి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు)లో మంగళవారం 250 మంది విద్యార్థులకు లక్ష రూపాయల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేసినట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి.జలీల్ తెలిపారు. పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శిష్యులు శిల్పిరెడ్డి, సృజంతి ,అనిత ,వినయ్ ల సహకారంతో పాఠశాలలో చదివే విద్యార్థులకు లక్ష రూపాయల విలువ గల స్పోర్ట్స్ డ్రస్సులను జిల్లా ఏఎంఓ అధికారి కే. అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి పి. మోహన్, సెక్టోరియల్ అధికారిఎం. శ్రీనివాస్, స్టాటికల్ ఆఫీసర్ బి. రాజేందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.జిల్లా అకాడమిక్ అధికారి కే. అశోక్ రెడ్డి మాట్లాడుతూ సాయం చేసిన వారికి విద్యార్థులు చదువులో ఉన్నత స్థాయికి వచ్చి నప్పుడే వారికి ఆనందం ఉంటుందని, దాతలు అందజేసే సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి పి.మోహన్ మాట్లాడుతూ చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలురు) అన్ని రంగాలలో ముందంజలో ఉందని తెలిపారు. సెక్టోరియల్ అధికారి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ చొప్పదండి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దాతల నుండి పొందే సౌకర్యాలను వినియోగించుకొని క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యనభ్యసించి ఉద్యోగాలు సాధించాలని కోరారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.డీ. జలీల్ మాట్లాడుతూ తన శిష్యులు సృజంతి, శిల్పి రెడ్డి, వినయ్, అనిత ఉన్నత స్థాయి లో విద్యను అభ్యసించి ఉద్యోగాలు సంపాదించి తిరిగి మళ్లీ పాఠశాల విద్యార్థులకు సాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కే. కృష్ణ? , ఆర్నకొండ ఫిజికల్ డైరెక్టర్ ఎం. చంద్రశేఖర్, ఉపాధ్యాయులు వీరేందర్, షరీఫ్,కుమార్, పుష్పలత సుధారాణి, శారద,శ్రీలత,అరుణశ్రీ, చంద్రశేఖర్, సుమ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర

**– రెండేళ్ల పాలనలో విద్యార్థి హామీల అమలు ఎక్కడ - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి విమర్శ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ విద్యార్థులను చైతన్యం చేసిన ఏకైక విద్యార్థి సంఘం ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) అని, గత 90 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తూ వస్తోందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభ సందర్భంగా మంగళవారం పట్టణంలో నిర్వహించిన విద్యార్థి మహా ప్రదర్శన ర్యాలీ అనంతరం జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మోడీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని, విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ దిశగా నడిపేందుకు కుట్ర చేస్తోందని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా, ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. అందాల పోటీలకు, అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లకు నిధులు ఉన్నప్పుడు విద్యార్థుల చదువులకు, సంక్షేమానికి నిధులు ఎందుకు లేవని ప్రశ్నించారు. మెస్సీతో ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుపై లేదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమానికి ముందు జూనియర్ కళాశాల మైదానం నుంచి కమాన్ చౌరస్తా మీదుగా ఎన్ఎస్ గార్డెన్స్ వరకు విద్యార్థి ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మార్కపురి సూర్య చేతుల మీదుగా ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా 4వ మహాసభ సాయి ఆజాద్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ మాట్లాడుతూ, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, పాఠ్యాంశాల్లో మతపరమైన అంశాలు చొప్పిస్తూ చరిత్రను తొలగించే ప్రయత్నాలను విద్యార్థులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. విభజన హామీల ప్రకారం తెలంగాణకు,




పెద్దపల్లి జిల్లాకు రావాల్సిన నవోదయ పాఠశాల ఇప్పటికీ ఏర్పాటు కాలేదని, బీజేపీ పెద్దపల్లి జిల్లాపై వివక్ష చూపుతోందని విమర్శించారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన ఎలక్ట్రిక్ స్కూటీలు, ఇంటింటికి ఉచిత ఇంటర్నెట్, రూ.5 లక్షల విద్య భరోసా కార్డు, మండలానికి అంతర్జాతీయ పాఠశాల, యూనివర్సిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నిరుద్యోగ భృతి, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వంటి హామీలు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్న విద్యాశాఖ పరిధిలోని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు సమస్యల కేంద్రాలుగా మారాయని, విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ మహాసభలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్, కోశాధికారి ఎల్కపల్లి సురేష్, కార్యవర్గ సభ్యులు మాతాంగి సాగర్, గుండ్లా లక్ష్మి ప్రసన్న, పల్లె హర్ష, సాయి అనుప్, సాయి తేజ, పూదరి సాయి, అభిషేక్, చైత్ర, మైథిలి, సాయి శరణ్య, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం లో రైతు దినోత్సవ వేడుకలు




**జమ్మికుంట,డిసెంబర్23 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ దివస్ – రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ, రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచి, ఆహార భద్రతను నిరంతరం కాపాడుతున్నారని అన్నారు. విత్తనం నాటడం నుంచి పంట కోత వరకు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, కష్టపడి పనిచేసే రైతుల సేవలను గుర్తించి గౌరవించడమే కిసాన్ దివస్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని, కిసాన్ దివస్ 2025 సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, సుస్థిర వ్యవసాయం, నీటి వనరుల సమర్థ వినియోగం, పంట బీమా, మార్కెటింగ్ సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి అని తెలిపారు... పి. విజయ్ గోపాల్ రెడ్డి, కెవికె ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రైతులు సాంకేతికత ను వినియోగించుకుంటూ ఖర్చు తక్కువ పద్ధతులను అవలంబిస్తూ ఆదాయాన్ని పెంచుకోవాలి అని రైతులను కోరారు. గో ఆధారిత వ్యవసాయం ప్రతి ఒక్క రైతు చేపట్టాల్సింది గా కోరారు. సీనియర్ శాస్త్ర వేత్త కెవికె హెడ్ డాక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి జీవితాంతం కృషి చేసిన భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అలాగే వికాసిత్ భారత్ రోజ్ గార్ మరియు ఆజీవికా మిషన్ చట్టం యొక్క ప్రధాన విషయాలు వివరించారు. ఈ కార్యక్రమానికి నాచురల్ ఫార్మింగ్ అధికారులు, కేవికే శాస్త్రవేత్తలు, రైతులు, మహిళా రైతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల వన్ డే కిసాన్ కార్యక్రమం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 23 :** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు 'వన్ డే కిసాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కనగర్తి గ్రామంలోని ఒక రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, వ్యవసాయ పనులను ప్రత్యక్షంగా అనుభవించారు.విద్యార్థులు వరి నాట్లు వేసే విధానాన్ని కళ్లారా చూసి తెలుసుకున్నారు. రైతులను ప్రశ్నిస్తూ నాట్లు వేసే సరైన సమయం, నారు వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చేవరకు ఉండే దశలు, ఆ సమయంలో ఎదురయ్యే కష్టాల గురించి వివరంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులను శాల్వాలతో సత్కరించి, వారిచే కేక్ కట్ చేయించారు. అనంతరం



"జై జవాన్ జై కిసాన్", "భారత్ మాతాకీ జై" నినాదాలు చేశారు. నాట్లు వేసిన అనంతరం విద్యార్థులు వ్యవసాయ క్షేత్రంలోనే భోజనం చేశారు.రైతుల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకున్న విద్యార్థులు రైతులను గౌరవించాల్సిన అవసరాన్ని తమ మాటల్లో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కరస్పాండెంట్లు రజనీ దేవి, కుమారస్వామి, అలేఖ్య, ఆకుల అజయ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొర్రెలు. మేకలకు. నట్టల నివారణకు మందులు

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** శ్రీరాంపూర్ మండలంలోని. పందిళ్ళ గ్రామంలో గల. గొర్రెలు. మేకలకు. నట్టల నివారణకు డాక్టర్లు మంగళవారం రోజునమందు తాగించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెలుతురు అశోక్. సర్పంచ్ మిట్టపల్లి కొమురయ్య. ఉప సర్పంచ్ ధర్మల రవి. సిబ్బంది సిలువేరి. రమేష్. వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రిటైల్ అమ్మకాలు చేపడితే చర్యలు తీసుకుంటాం

**రాందేవ్ మొబైల్ షాప్ ముందు నిరసన మొబైల్ షాప్ యూనియన్**

**జమ్మికుంట, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట గాంధీ చౌరస్తా సమీపంలోని రాందేవ్ మొబైల్స్ షాప్ వద్ద స్థానిక మొబైల్ షాప్ యూనియన్ సభ్యులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసుకున్న మొబైల్ షాప్ యూనియన్ సభ్యులు మంగళవారం రాందేవ్ మొబైల్ షాప్ వద్దకు వచ్చి స్థానికంగా మీరు రిటైల్ అమ్మకాలు కొనసాగించడం వల్ల మా జీవనోపాధి కోల్పోతున్నామని అన్నారు. గతంలో ఈ విషయంపై చర్చించిన రాందేవ్ మొబైల్ షాప్ యజమాని రిటైల్ అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఇకపై రిటైల్ అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించి బ్యానర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జమ్మికుంట




పట్టణంలో మార్వాడీలు తమ వ్యాపారాలను విస్తరిస్తూ స్థానికంగా ఉన్న మా కడుపులు కొడుతున్నారని ఇలాగే కొనసాగితే స్థానిక మొబైల్ షాప్ యజమానులు నడిరోడ్డున పడే అవకాశం ఉందని ఇలాంటివారిని ప్రోత్సహించకుండా స్థానికులు మన వారి వద్ద తమ క్రయవిక్రయాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొబైల్ షాప్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కుసుమ శ్రీనివాస్, అధ్యక్షులు ముషం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వంగ మోహన్, కోశాధికారి చిన్నాల రమేష్ తో పాటు మొబైల్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు..

# జెండా చౌరస్తా కూరగాయల మార్కెట్ పనులపై ఎమ్మెల్యే సమీక్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 23:** పెద్దపల్లి పట్టణ ప్రజల చిరకాల కోరికైన జెండా చౌరస్తా వద్ద నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణానికి సంబంధించి గౌరవ పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మున్సిపల్ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జెండా చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న కూరగాయలతో పాటు మాంసాహార మార్కెట్‌కు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన నేపథ్యంలో, డీపీఆర్‌లు మరియు నమూనాలను పరిశీలించి నెల రోజులలోపు పనులు ప్రారంభించి పట్టణ ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్టు కలవేన రాజేందర్‌ను పరామర్శ

**-ఆకుల స్వామి వివేక్ పటేల్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23 :** పక్షవాతానికి గురై పెద్దపల్లి పట్టణంలోని ప్రతిమ ఆసుపత్రి అత్యవసర చికిత్స విభాగం (ఎమర్జెన్సీ వార్డు)లో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు కలవేన రాజేందర్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాజేందర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన అన్ని సహాయ, సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.



# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం

**కొనరావుపేట: డిసెంబర్. 23(ప్రజా జ్యోతి) :** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి





శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాజీ సర్పంచ్ ద్యావ శంకర్ కు నూతన పాలకవర్గం శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**- బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు**

**-జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలి**

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23( ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి, గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు తీసుకొని నివేదిక




సమర్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. పాఠశాల బస్సులపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ అతికించాలని సూచించారు.జనవరి 1 నుండి 31వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని సూచించారు. తిమ్మాపూర్ లోని సారథి ట్రాఫిక్ అవగాహన పార్కును విద్యార్థులు సందర్శించేలా చూడాలని తెలిపారు. విభిన్న కార్యక్రమాల ద్వారా రోడ్డు అవగాహన మాస ఉత్సవాలు ఏర్పాటు చేయాలని అన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గురించి వివరించారు. గత సంవత్సరం కాలంలో ప్రమాదాలు, మరణించిన వారి సంఖ్య తదితర వివరాలు వెల్లడించారు. కరీంనగర్- జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు ఎక్కువగా ఉన్నందున రాత్రి వేళల్లో దారి కనిపించక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సంభవిత అధికారులు ఈ మార్గంలో వాహనదారులకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోరా పాఠశాలలో ఘనంగా గ్రీన్ డే వేడుకలు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 23( ప్రజాజ్యోతి):** నగరంలోని కోరా హైస్కూల్ లో ఘనంగా గ్రీన్ డే సంబరాలు అంబరాన్నంటాయి. ముందుగా పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగల సంతోష్ రెడ్డి లు అమ్మవారిని పూజించి జ్యోతిప్రజ్వలన చేసి శాకంభరి రూపంలో అమ్మవారిని అలంకరించారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ఆకుపచ్చ రంగు కురగాయల, పండ్ల వేషధారణలో అలరించి వాటి ప్రాముఖ్యతని తెలియచేసారు. తరువాత ప్రీప్రైమరీ విద్యార్థిని విద్యార్థులు ర్యాంప్‌వాక్ మరియు వివిధ న ృత్యాలతో చూడ ముచ్చటగా తల్లితండ్రులని




ఆకట్టుకున్నారు. ఇంకా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు న ృత్యాలతో చిన్నరులతో కలిసి కోలాహలంగా పాఠశాల వాతవరణాన్ని మార్చారు. దీనిలో బాగంగా డైరెక్టర్లు హరిక ృష?,సంతోష్ రెడ్డి గార్లు ఆకుపచ్చ రంగుతో చిన్నారులు కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్నారని పచ్చదనం పరిశుభ్రత ప్రగతికి ధోహధ పడుతుందనీ పేర్కొన్నారు తదుపరి ఉపాధ్యాయులకి బహుమతి ప్రధానం చెసారు.ఈ సందరగా ప్రతి ఒక్క తల్లి తండ్రులకి దన్యవాదాలు తెలిపారు.

# ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ),డిసెంబర్ 23:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ వేణు కేక్ కట్ చేసి ఉద్యోగులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తును కులమతాలకు అతీతంగా చూడాలని, ఆయన ప్రేమ, శాంతి సందేశాలు అందరికీ ఆదర్శమని అన్నారు.ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ సంఘం కులమతాలకు అతీతంగా పనిచేస్తూ సోదరభావాన్ని పెంపొందిస్తోందని తెలిపారు. యేసుక్రీస్తు పరుల కోసం జీవించిన మహనీయుడని కొనియాడారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు, పిల్లల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# దత్తత గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం

**చొప్పదండి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ ఆధ్వర్యంలో చొప్పదండి లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త డా. రజనీకాంత్ అధ్యక్షత వహిస్తూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని, మొక్కజొన్న పంటలలో అధిక దిగుబడికి కలుపు మందులు, చీడ పీడల యాజమాన్యం, జీరో టిల్లేజ్ మొక్కజొన్న సాగు లో మెళకువల పైన అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త డా. జి. ఉషారాణి వరి నారుమడి యాజమాన్యం గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల వరి ,మొక్కజొన్న క్షేత్రాలలో క్షేత్ర సందర్శన నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులలో మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశంఉంది కావున నివారణకు 0.4 గ్రా. ఎమామెక్టిన్ బెంజోయేట లేదా 0.3 మి.లీ. క్లోరంత్రానిలిప్రోల్ లీటర్ నీటికి కలిపి మొక్క సుడుల్లో పిచికారీ చేయాలి. రాత్రి ఉష్ో?గ్రతలు తక్కువగా ఉండటం వల్ల నేల ద్వారా ఎరువులను పీల్చుకునే సామర్థ్యం తగ్గుతుంది. అందువల్ల మొక్కజొన్నలో 10 గ్రా. 19:19:19 ఎరువును లీటర్. నీటికి కలిపి ఆకులపై పిచికారీ చేయాలి. వరిలో నారుమడిలో చలి యాజమాన్య పద్ధతులు పాటించాలి. రాత్రిపూట నారుమడిలో నీరు ఉంచి, ఉదయాన్నే చల్లటి నీటిని తీసివేసి కొత్త నీరు పెట్టాలి. చలి తీవ్రత ఎక్కువైన సందర్భంలో 19:19:19, 5 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారిణి రమ్య జ్యోత్స్న మాట్లాడుతూ రైతులు అధికసంఖ్యలో పాల్గొని శాస్త్రవేత్తల సూచనలు ఆచరిస్తూ, మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్, రైతులు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరస్యత అవగాహన సదస్సు

**కొనరావుపేట: డిసెంబర్.23(ప్రజా జ్యోతి:)**ఆర్థిక అక్షరస్యత కేంద్రం వారి ఆధ్వర్యములో కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో బాగంగా డిఇఎఫ్ అకౌంట్స్ కేవైసీ అప్డేట్ సైబర్ క్రైమ్ భీమా పథకాల పై అవగహన కల్పించారు.ఈ కార్యక్రమములో ఆర్థిక అక్షరస్యత కేంద్రం కౌన్సిలర్లు అభిషేక్, శ్రావణ్ కుమార్, వంశీ క ృష్ణ, బ్యాంక్ ఆఫ్ బరోడా బీసీ వికాస్, గ్రామ సర్పంచ్ స్వామి, ఉపసర్పంచ్ శేఖర్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మంగళ గడ్డ శ్రమజీవి యాత్ర ఆధ్వర్యంలో నూతన ఉపసర్పంచ్ తాళ్ల విజయ్‌కు ఘన సన్మానం

**ముస్తాబాద్, డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):** మంగళ గడ్డ శ్రమజీవి యాత్ర ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉపసర్పంచ్‌గా ఘన విజయం సాధించిన తాళ్ల విజయ్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన తాళ్ల విజయ్ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని ఈ సందర్భంగా నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిగిరి కుమార్, గడ్డి కుమార్, శీల ప్రశాంత్, కాంతుల ఎల్లం, దొరగోళ్ల బాలేలు, వెంకటేష్, బాలయ్య, రాజు, రజినీకాంత్, నరేష్, శ్రీధర్ తదితరులు పాల్గొని తాళ్ల విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా తాళ్ల విజయ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు క



ృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎల్లవేళలా ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్ట లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స విజయవంతం

### గ్లాడ్ బ్లాడర్ స్టోన్‌తో బాధపడుతున్న మహిళకు సురక్షిత ఆపరేషన్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 23:** పెద్దపల్లి జిల్లా వెన్నెంపల్లి గ్రామానికి చెందిన 29 సంవత్సరాల మహిళకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. సదరు మహిళ గత కొంతకాలంగా కడుపు కుడి వైపున తీవ్రమైన నొప్పితో బాధపడుతూ, గ్లాడ్ బ్లాడర్‌లో 14 ఎంఎం స్టోన్ ఉన్నట్లు గుర్తించడంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఇంతకుముందే ఆమెకు నాలుగు పెద్ద ఆపరేషన్లు జరగడంతో చేయాల్సిన శస్త్రచికిత్స అత్యంత క్లిష్టమైనదిగా మారింది. ఈ నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుని డా. అమర్ సింహా రెడ్డి (లాప్రోస్కోపిక్ సర్జన్) ఆధ్వర్యంలో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ



శస్త్రచికిత్సలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష? చంద్రిక, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని కీలక పాత్ర పోషించారు. ఇట్టి క్లిష్ట శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్యుల బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్రచికిత్సలు సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సైబర్ నేరాల పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం-ఆర్బీఐ ఆధ్వర్యంలో 'ఈ-బాట్' అవగాహన సదస్సు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23( ప్రజాజ్యోతి):** మారుతున్న కాలానికి అనుగుణంగా పెరిగిపోతున్న సైబర్ నేరాలు, డిజిటల్ మోసాల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. మంగళవారం కమీషనరేట్ కేంద్రంలోని 'అస్త్ర' హాలులో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూనేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా 'డిజిటల్ అరెస్ట్' వంటి కొత్త రకం నేరాల పట్ల పోలీసులు త్వరితగతిన




స్పందించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సైబర్ భద్రత? డిజిటల్ లావాదేవీలు,నకిలీ నోట్ల గుర్తింపు, బ్యాంకింగ్ లావాదేవీల్లో మోసాలు జరిగినప్పుడు ఆర్బీఐ అంబుడ్స్‌మన్ సేవలను ఎలా వినియోగించుకోవాలో సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, కమీషనరేటు పరిధిలోని ఏసీపీలు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్లు ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పనులు చేసి ప్రజల మెప్పు పొందండి

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** గ్రామాభివృద్ధి కోసం మంచి పనులు చేయడం ద్వారా సర్పంచులు ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులతో ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొత్తగా పంచాయతీ పగ్గాలు చేపట్టిన పాలకవర్గాలు గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత, ప్రజారోగ్యం, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడం,వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకు అత్యంతప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా పారదర్శకంగా పాలన అందించడం ద్వారా ప్రజల మెప్పు పొందాలన్నారు. ఈ సమావేశంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, చీమలకుంటపల్లి, చొక్కారావుపేట, గుండ్లపల్లి, గుండ్లపల్లి ఎక్స్ రోడ్, హన్మాజీపల్లి, ఖాసీంపేట,చొక్కారావుపల్లిగ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు హాజరయ్యారు.

# కరీంనగర్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

## 33 జిల్లాల నుంచి 1200 మంది క్రీడాకారులు రాక

### కబడ్డి సంఘం చీఫ్ పాటర్న్ ప్రసాదరావు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కబడి సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం హాకీ మైదానంలో ఈనెల 25 నుంచి 28 వరకు 72వ రాష్ట్రస్థాయి సీనియర్స్ పురుషుల మహిళల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ సంఘం చీఫ్ పాటర్న్ పారామిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఈ ప్రసాద్ రావు తెలిపారు. మంగళవారం మంకమ్మ తోటలోని పారమిత పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కరీంనగర్ వేదికగా 17 సంవత్సరాల అనంతరం కబడ్డీలో రాష్ట్ర పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . పోటీలను ఘనంగా నిర్వహించడానికి తెలిపారు . తెలంగాణలోని 33 జిల్లాల నుంచి క్రీడాకారులు రాలున్నట్లు పేర్కొన్నారు. 1200 మంది క్రీడాకారులు 100 మంది రెఫరీలు, 40 మంది కబడి సంఘం బాధ్యులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఏషియన్ గేమ్స్ లో కబడ్డీ ఉండగా ఒలంపిక్ లాంటి మెగా పోటీలకు కూడా భవిష్య త్తులో కబడ్డీ క్రీడ ఎంపిక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో కబడ్డీ క్రీడను ప్రోత్సహించడానికి రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు డాక్టర్ అమిత్ కుమార్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు అట్టహాసంగా కబడ్డీ పోటీలు జరగనున్నట్లు పేర్కొన్నారు ఆస్ట్రో టర్ఫ్ మైదానాలపై పోటీలు జరుగుతాయని, లీగ్ కం నాకౌట్ పద్ధతిలో పోటీలు జరగనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్లకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు బుధవారంతో పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్ సంపత్ రావు మాట్లాడుతూ 25న సాయంత్రం నాలుగు గంటలకు జరిగే పోటీల ప్రారంభోత్సవానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో పాటు శాసనసభ్యులు గంగుల కమలాకర్ , మేడిపల్లి సత్యం , కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ అలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ముగింపు వేడుకలకు కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరు అవుతారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి మల్లేష్ గౌడ్, పారామిత విద్యాసంస్థల డైరెక్టర్ అనుకర్ రావు, కబడ్డీ సంఘం కోశాధికారి కే శ్రీనివాస తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నాడు భర్త ఎంపీటీసీ నేడు భార్య సర్పంచ్

**రామడుగు,డిసెంబర్23,(ప్రజా జ్యోతి):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ ఎంపీటీసీ-1 గా



ప్రజాసేవ చేసిన ఎడవెల్లి నరేందర్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం జరిగిన స్థానిక సంస్థల పంచాయతీ పోరులో భార్య వనజను బరిలో నిలబెట్టి భారీ మెజారిటీని సొంతం చేసుకున్నారు. గతంలో నరేందర్ రెడ్డి ఎంపీటీసీ-1 గా గ్రామంలో,మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నో అభివృద్ధి పనులు చేశాడు. మరి నేడు భార్య వనజ గ్రామ సర్పంచిగా గ్రామానికి ఎటువంటి సేవలు అందిస్తుందో వేచి చూడాల్సిందే మరి.

## పశువైద్య శిబిరానికి స్పందన



**కోనరావుపేట: డిసెంబర్.23(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలోనిర్వహించిన పశువైద్య శిబిరానికి స్పందన లభించింది. గ్రామంలోఏర్పాటు చేసిన శిబిరంలో పశువుల్లో చూడి పరీక్షలు, ఇతర సాధారణవ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం శీతాకాలంలో పశువులఆరోగ్యం పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అగ్రహారం డెయిరీ మేనేజర్ రవి, డాక్టర్ముత్యంరెడ్డి, కనగర్తి చైర్మన్ జిల్లెల్ల లక్ష్మారెడ్డి, సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి. సెక్రెటరీ అండెం రాజరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్లు సాగర్. మహేశ్. సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల కు పరామర్శ

**కోరుట్ల, డిసెంబర్ 23 ప్రజాజ్యోతి:** కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన మారంపల్లి నర్సు, జోగినపల్లి గ్రామంలో దివంగత ఎంపీటీసీ సభ్యుడు బద్దం నాగేశ్వర్ రెడ్డి తల్లి బద్దం లక్ష్మి, మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన కాగు రాజ మల్లయ్య తల్లి మృతికి సంబంధించి ఆయా కుటుంబాలను కలిసి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి అంతడుపుల పుష్పలత నరసయ్య, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, గుండంపల్లి సర్పంచ్ శ్రీమతి దప్పుల పద్మ నరసయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అత్యవసర సమయంలో 11వసారి రక్తదానం చేసిన యువకుడు

**- సంగ సందీప్ సేవా మనసుకు అభినందనలు**

**కోరుట్ల, డిసెంబర్ 23 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలోని శివసాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న భీమారాజు అనే మహిళకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ఏబీ పాజిటివ్ రక్తం అవసరమైంది. రక్తదాత కోసం పేషెంట్ కుటుంబ సభ్యులు వెతుకుతుండగా, రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఉదయ్ కుమార్, మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత సంగ సందీప్ కి సమాచారం అందించారు. సమాచారం అందగానే సందీప్ ఎలాంటి ఆలస్యం లేకుండా మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కు చేరుకొని రక్తదానం చేసి, అత్యవసర పరిస్థితిలో ఉన్న మహిళ ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించారు. సంగ సందీప్ 11వ రక్తదానం కావడం విశేషం. నిరంతరం సమాజ సేవలో ముందుండే ఆయన సేవాభావాన్ని గుర్తించి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు మరియు స్నేహితులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.



## గ్రామాభివృద్ధికి బీజేపీ తప్పకుండా సహకరిస్తుంది

**తిమ్మాపూర్ బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి**



**తిమ్మాపూర్ డిసెంబర్ 23( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కి సంబంధించి బీజేపీ తప్పకుండా సహకరిస్తుందని బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు.మోదీ గిఫ్ట్ పేరిట 10 వ తరగతి విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉచితంగా అందిస్తున్న సైకిల్ లను మంగళవారం మొగిలిపాలెం విద్యార్థులకు అందించారు.స్థానిక జడ్పి పాఠశాల హెచ్ఎం నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 15 మంది విద్యార్థులకు సైకిల్ లను అందించారు.అంతకుముందు బస్టాండ్ చౌరస్తా లో గ్రామస్తులంతా కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించి పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉన్నారని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిధులను నేరుగా గ్రామ పంచాయతీ లకు పంపిస్తున్నదని పేర్కొన్నారు.మొగిలిపాలెం అభివృద్ధి కి బీజేపీ తప్పకుండా సహకరిస్తుందని, ప్రజలు ఆదరించాలని పేర్కొన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం వల్ల ఆనాటి పోరాట యోధుల త్యాగాలు నేటి తరానికి తెలుస్తున్నాయని అన్నారు. గ్రామ అభివృద్ధిలో సంబంధించి కేంద్ర మంత్రి సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని,ఉచిత సైకిల్ ల పంపిణీ కార్యక్రమం భవిష్యత్ కూడా జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాట్ల తిరుపతి,ఉప సర్పంచ్ మేకల అనిల్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పాశం రాఘవ రెడ్డి,దళిత మోర్చా అధ్యక్షుడు ఎల్కపెల్లి స్వామి,బూత్ కమిటీ అధ్యక్షులు వరుకోలు రాజయ్య,సాయిల్ల అరవింద్,సీనియర్ నాయకులు పాశం వీర రాఘవరెడ్డి,గర్రెపెల్లి యాదగిరి,జవ్వాజీ శ్రీనివాస్, పాడె అనిల్,మండల నాయకులు బుర్ర శ్రీనివాస్, రేగూరి సుగుణాకర్, బుడిగె మహేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుడికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్‌కు సన్మానం



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 23,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన సంఘటన ఒకటి చోటుచేసుకుంది. అకస్మాత్తుగా అస్వస్థతకు గురైన ప్రయాణికుడికి సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన పోలీస్ కానిస్టేబుల్‌ను జగిత్యాల త్రీవీలర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం రోజున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ ధైర్యసాహసాలు, మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ జగిత్యాల త్రీవీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి సేవా భావన ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ మహమ్మద్ హాజీ,అఖిల భారత మానవ హక్కుల పరిషత్ జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన ఆక్రమణలు తక్షణమే తొలగించాలి

**-యావర్ రోడ్డు 100 ఫీట్లు విస్తరణ చేయాల్సిన ఆవశ్యకత ఉంది**

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 23,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే రాజకీయాల్లో కొనసాగుతా అనడం విడ్డూరంగా ఉంది.యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి ఎమ్మెల్యే కారణం కాదా అని ప్రశ్నించారు.జగిత్యాల మున్సిపల్ యావర్ రోడ్డును 100 ఫీట్ల విస్తరణ చేయాలని తీర్మానం చేస్తే,కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తాదో అని ఏడాదిన్నర నివేదిక తొక్కి పెట్టి, ఎన్నికల్లో లబ్ది కోసం యావర్ రోడ్డు విస్తరణ తెరపైకి తెచ్చారు.100 ఫీట్ల విస్తరణ చేయాలని ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను టౌన్ ప్లానింగ్ 2017 జూన్ లో ప్రభుత్వానికి సమర్పించారు.ఎమ్మెల్యే ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరాలు జాప్యం చేశారు.2021 జూన్ 14న 100 ఫీట్ల కోసం జి ఓ 94 ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఎమ్మెల్యే గా ఎన్నికైన రెండేళ్ల తర్వాత 2023 ఆగస్టు లో టీ డి ఆర్ తెర పైకి తీసుకు వచ్చారు. పదేళ్ళ అధికారంలో ఉండి కూడా ఎందుకు విస్తరణ చేయలేదు.యావర్ రోడ్డు విస్తరణ చేపట్టడం మీ బాధ్యత కాదా అని నిలదీశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 జూన్ 2024 సీ ఏం రేవంత్ రెడ్డికి యావర్ రోడ్డు లేఖ రాశానని దీంతో సీఎం స్పందించి, అధికారులను ఆదేశించగా సుమారు 100 కోట్ల వ్యయం అవుతుందని కలెక్టర్ సిఎం కు నివేదించారనీ గుర్తు చేశారు. యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం అయ్యి ప్రజలకు జవాబు చెప్పలేక ఎమ్మెల్యే ఇప్పుడు కొత్తగా యావర్ రోడ్డు విస్తరణ చేస్త అంటున్నారు.ఇన్నాళ్లు విస్తరణ చేపడుత అంటే అడ్డుకున్నదెవరు చెప్పాలి.మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు,ఆక్రమణలు తొలగించాలని అధికాలకు లేఖా రాస్తే ప్రజలకు ఇచ్చే నోటీస్ లో కూడా నా పేరు పెట్టారు అని అన్నారు.

# మంగళ గడ్డ శ్రమజీవి యాత్ర ఆధ్వర్యంలో నూతన ఉపసర్పంచ్ తాళ్ల విజయ్‌కు ఘన సన్మానం

**ముస్తాబాద్, డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):** మంగళ గడ్డ శ్రమజీవి యాత్ర ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉపసర్పంచ్‌గా ఘన విజయం సాధించిన తాళ్ల విజయ్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన తాళ్ల విజయ్ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని ఈ సందర్భంగా నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిగిరి కుమార్, గడ్డి కుమార్, శీల ప్రశాంత్, కాంతుల ఎల్లం, దొరగోళ్ల బాలేలు, వెంకటేష్, బాలయ్య, రాజు, రజినీకాంత్, నరేష్, శ్రీధర్ తదితరులు పాల్గొని తాళ్ల విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా తాళ్ల విజయ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు క



ృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎల్లవేళలా ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్ట లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స విజయవంతం

### గ్లాడ్ బ్లాడర్ స్టోన్‌తో బాధపడుతున్న మహిళకు సురక్షిత ఆపరేషన్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 23:** పెద్దపల్లి జిల్లా వెన్నంపల్లి గ్రామానికి చెందిన 29 సంవత్సరాల మహిళకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. సదరు మహిళ గత కొంతకాలంగా కడుపు కుడి వైపున తీవ్రమైన నొప్పితో బాధపడుతూ, గ్లాడ్ బ్లాడర్‌లో 14 ఎంఎం స్టోన్ ఉన్నట్లు గుర్తించడంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఇంతకుముందే ఆమెకు నాలుగు పెద్ద ఆపరేషన్లు జరగడంతో చేయాల్సిన శస్త్రచికిత్స అత్యంత క్లిష్టమైనదిగా మారింది. ఈ నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుని డా. అమర్ సింహ్ రెడ్డి (లాప్రోస్కోపిక్ సర్జన్) ఆధ్వర్యంలో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ



శస్త్రచికిత్సలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విషు? చంద్రిక, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని కీలక పాత్ర పోషించారు. ఇట్టి క్లిష్ట శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్యుల బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్రచికిత్సలు సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సైబర్ నేరాల పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం-ఆర్బీఐ ఆధ్వర్యంలో 'ఈ-బాట్' అవగాహన సదస్సు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23( ప్రజాజ్యోతి):** మారుతున్న కాలానికి అనుగుణంగా పెరిగిపోతున్న సైబర్ నేరాలు, డిజిటల్ మోసాల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. మంగళవారం కమీషనరేట్ కేంద్రంలోని 'అస్త్ర' హాలులో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూనేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా 'డిజిటల్ అరెస్ట్' వంటి కొత్త రకం నేరాల పట్ల పోలీసులు త్వరితగతిన



స్పందించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సైబర్ భద్రత? డిజిటల్ లావాదేవీలు,నకిలీ నోట్ల గుర్తింపు, బ్యాంకింగ్ లావాదేవీల్లో మోసాలు జరిగినప్పుడు ఆర్బీఐ అంబుడ్స్‌మన్ సేవలను ఎలా వినియోగించుకోవాలో సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, కమీషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్లు ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పనులు చేసి ప్రజల మెప్పు పొందండి

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** గ్రామాభివృద్ధి కోసం మంచి పనులు చేయడం ద్వారా సర్పంచులు ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులతో ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొత్తగా పంచాయతీ పగ్గాలు చేపట్టిన పాలకవర్గాలు గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత, ప్రజారోగ్యం, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడం,వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకు అత్యంతప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా పారదర్శకంగా పాలన అందించడం ద్వారా ప్రజల మెప్పు పొందాలన్నారు. ఈ సమావేశంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, చీమలకుంటపల్లి, చొక్కారావుపేట, గుండ్లపల్లి, గుండ్లపల్లి ఎక్స్ రోడ్, హన్మాజీపల్లి, ఖాసీంపేట,చొక్కారావుపల్లిగ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు హాజరయ్యారు.

# కరీంనగర్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

## 33 జిల్లాల నుంచి 1200 మంది క్రీడాకారులు రాక

### కబడ్డి సంఘం చీఫ్ పాటర్న్ ప్రసాదరావు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కబడి సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం హాకీ మైదానంలో ఈనెల 25 నుంచి 28 వరకు 72వ రాష్ట్రస్థాయి సీనియర్స్ పురుషుల మహిళల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ సంఘం చీఫ్ పాటర్న్ పారామిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఈ ప్రసాద్ రావు తెలిపారు. మంగళవారం మంకమ్మ తోటలోని పారమిత పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కరీంనగర్ వేదికగా 17 సంవత్సరాల అనంతరం కబడ్డీలో రాష్ట్ర పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . పోటీలను ఘనంగా నిర్వహించడానికి తెలిపారు . తెలంగాణలోని 33 జిల్లాల నుంచి క్రీడాకారులు రాలున్నట్లు పేర్కొన్నారు. 1200 మంది క్రీడాకారులు 100 మంది రెఫరీలు, 40 మంది కబడి సంఘం బాధ్యులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఏషియన్ గేమ్స్ లో కబడ్డీ ఉండగా ఒలంపిక్ లాంటి మెగా పోటీలకు కూడా భవిష్య త్తులో కబడ్డీ క్రీడ ఎంపిక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో కబడ్డీ క్రీడను ప్రోత్సహించడానికి రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు డాక్టర్ అమిత్ కుమార్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు అట్టహాసంగా కబడ్డీ పోటీలు జరగనున్నట్లు పేర్కొన్నారు ఆస్ట్రో టర్ఫ్ మైదానాలపై పోటీలు జరుగుతాయని, లీగ్ కం నాకౌట్ పద్ధతిలో పోటీలు జరగనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు బుధవారంతో పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్ సంపత్ రావు మాట్లాడుతూ 25న సాయంత్రం నాలుగు గంటలకు జరిగే పోటీల ప్రారంభోత్సవానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్డూరి లక్ష్మణ్ కుమార్ లతో పాటు శాసనసభ్యులు గంగుల కమలాకర్ , మేడిపల్లి సత్యం , కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ముగింపు వేడుకలకు కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరు అవుతారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి మల్లేష్ గౌడ్, పారామిత విద్యాసంస్థల డైరెక్టర్ అనుకర్ రావు, కబడ్డీ సంఘం కోశాధికారి కే శ్రీనివాస తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నాడు భర్త ఎంపీటీసీ నేడు భార్య సర్పంచ్

**రామడుగు,డిసెంబర్23,(ప్రజా జ్యోతి):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ ఎంపీటీసీ-1 గా



ప్రజాసేవ చేసిన ఎడవెల్లి నరేందర్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం జరిగిన స్థానిక సంస్థల పంచాయతీ పోరులో భార్య వనజను బరిలో నిలబెట్టి భారీ మెజారిటీని సొంతం చేసుకున్నారు. గతంలో నరేందర్ రెడ్డి ఎంపీటీసీ-1 గా గ్రామంలో,మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నో అభివృద్ధి పనులు చేశాడు. మరి నేడు భార్య వనజ గ్రామ సర్పంచిగా గ్రామానికి ఎటువంటి సేవలు అందిస్తుందో వేచి చూడాల్సిందే మరి.